
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం


మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 106 | మంగళవారం 28 జూలై 2026 | పేజీలు : 4 | వెల : 3/-

# ఏపీలో ఇప్పటికి 69 శాతం వర్షపాతం లోటు





## వరి పంటపై తీవ్ర ప్రభావం

## ఎల్‌నినో ప్రభావంపై రైతుల్లో అవగాహన కల్పించండి

## సమీక్షలో సీఎం చంద్రబాబు నాయుడు

**(అంకుశం, అమరావతి, జూలై 28):**

రాష్ట్రంపై ఎల్‌నినో ప్రభావం, ప్రభుత్వ పరంగా తీసుకోవాల్సిన చర్యలు, రైతుల్లో కల్పించాల్సిన అవగాహనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జూలై నెలలో 69 శాతం లోటు వర్షపాతం నమోదైనట్లు తెలిపిన అధికారులు. వచ్చే మూడు నెలల్లో సరాసరి 35 నుంచి 40 శాత మేర లోటు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందన్న అధికారులు. జూన్ – నవంబర్ మధ్య 844 మి.మీ వర్షపాతం నమోదుకావాల్సి ఉండగా 551 మి.మీ మాత్రమే నమోదయ్యే అవకాశం ఉందని వివరించిన అధికారులు. అంచనాలకు మించి ఎల్‌నినో ప్రభావం ఉండబోతుందని తెలిపిన అధికారులు. కృష్ణా, గోదావరి బేసిన్లలో ఎగువ రాష్ట్రాల నుంచి జలాలు వచ్చే అవకాశంపై సీఎం ఆరా. అన్ని జిల్లాల్లోనూ ఎల్‌నినో ప్రభావం చూపిస్తోందని, ఎక్కువగా పశ్చిమ - మిగతా 2లో

# అమరావతిలో జెనోమిక్ సొల్యూషన్ సెంటర్

### ఏపీ ప్రభుత్వంతో ఎంఓయూ కుదుర్చుకున్న ఆస్ట్రాజెనెకా ఇండియా

### సీఎం చంద్రబాబు సమక్షంలో ఎంఓయూ కుదుర్చుకున్న ఫార్మా సంస్థ



**(అంకుశం, అమరావతి, జూలై 28):**

కాన్సర్ రంగంలో జన్యుపరమైన పరిశోధనల ద్వారా వైద్య చికిత్సలను అందించేందుకు వీలుగా కీలకమైన ముందడుగు పడింది. అమరావతిలో ఇంటిగ్రేటెడ్ ప్రెసిషన్ అంకాలజీ విధానాన్ని ప్రారంభించేందుకు వీలుగా అంతర్జాతీయ ఫార్మాసుటికల్, బయో టెక్నాలజీ దిగ్గజ సంస్థ ఆస్ట్రాజెనెకా ఇండియా ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. అమరావతిలో ఇంటిగ్రేటెడ్ జెనోమిక్స్ సొల్యూషన్ సెంటర్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఎంఓయూ కుదుర్చుకుంది. సీఎం చంద్రబాబు నాయుడు సమక్షంలో వైద్యారోగ్యశాఖ-- ఆస్ట్రాజెనెకా ఇండియా సంస్థల ప్రతినిధులు ఒప్పందాలపై సంతకాలు చేశారు. రిలయన్స్‌కు చెందిన స్ట్రాండ్ లైఫ్ సైన్సెస్, క్యూఆర్ఏఐ సంస్థలతో కలిసి ఆస్ట్రా జెనెకా ఇండియా ఇంటిగ్రేటెడ్ జెనోమిక్ సొల్యూషన్స్ సెంటర్ ఏర్పాటు చేయనుంది. అమరావతిలో దేశంలోనే మొట్టమొదటి ఇంటిగ్రేటెడ్ ప్రెసిషన్ అంకాలజీ చికిత్సా విధానాన్ని ప్రారంభించేందుకు ఈ ఎంఓయూ కుదుర్చుకున్నారు. ఊపిరితిత్తులు, రొమ్ము కాన్సర్ రోగుల కోసం అధునాతన జన్యు పరీక్షలు, బయోమార్కర్ టెస్టింగ్ చేసేందుకు వీలుగా ఇంటిగ్రేటెడ్ జెనోమిక్ సొల్యూషన్ సెంటర్‌ను ఆస్ట్రా జెనెకా ఏర్పాటు చేయనుంది. అమరావతి క్వాంటం వ్యాలీ-- ఆస్ట్రా జెనెకా ఇండియా భాగస్వామ్యంతో ఇంటిగ్రేటెడ్ ప్రెసిషన్ అంకాలజీ చికిత్సా విధానాన్ని ప్రారంభించనున్నారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ , నెక్సట్ జనరేషన్ సీక్వెన్సింగ్ , ఆధునిక జన్యుచికిత్సా విధానాల్ని వినియోగించి కాన్సర్ ప్రారంభదశలోనే గుర్తించి శరీర తత్వానికి అనుగుణంగా చికిత్స అందించేలా ఈ ఇంటిగ్రేటెడ్ ప్రెసిషన్ అంకాలజీ విధానం ఉపకరించనుంది. ఊపిరితిత్తుల కాన్సర్ ను ముందుగా గుర్తించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో కూడిన ఎక్స్ రే ఆధారిత వ్యవస్థను ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఏర్పాటు చేయనుంది. తద్వారా రోగులను వేగంగా స్క్రీనింగ్, డయాగ్నోస్టిక్ సేవలు అందటం తో పాటు ఎలాంటి జాప్యం లేకుండా చికిత్స చేసేందుకు వీలుగా మార్గం సుగమం కానుంది. ప్రజలందరికీ అందుబాటులో అత్యాధునిక వైద్య సదుపాయాలను తీసుకురావటమే ఈ ఒప్పందం లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీఎస్ జి.సాయి ప్రసాద్, ఆస్ట్రాజెనెకా ఇండియా ఎండీ ఏ. ప్రవీణ్ రావు , స్ట్రాండ్ లైఫ్ సైన్సెస్, క్యూర్ ఏఐ సంస్థల ప్రతినిధులు, వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# పనుల్లో నాసిరకం.. బిల్లులు నిలిపివేయండి

### నాణ్యతపై నివేదిక ఆవ్వాలని అధికారులకు డిప్యూటీ సీఎం పవన్ ఆదేశం

**(అంకుశం, అమరావతి, జూలై 28):**



పెదపెంకి అభివృద్ధి పనుల్లో నాణ్యతా లోపాలపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ విషయమై నివేదిక ఇవ్వాలని క్వాలిటీ కంట్రోల్ అధికారులను ఆదేశించారు. సంబంధిత రోడ్ల బిల్లులు నిలిపివేయాలని ఆదేశించిన ఉప ముఖ్యమంత్రి పెదపెంకిలో అభివద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచన. పార్వతీపురం మన్యం జిల్లా పరిధిలోని పెదపెంకి గ్రామంలో చేపట్టిన అభివద్ధి పనుల్లో నాణ్యతా లోపాలపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీవ్రంగా స్పందించారు. నాణ్యతా ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్‌పై తక్షణం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సంబంధిత పనుల బిల్లులను వెంటనే నిలిపివేయాలని జిల్లా కలెక్టర్‌తోపాటు సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పెదపెంకి గ్రామంలో నిర్మించిన కొన్ని సిమెంట్ రోడ్లలో పగుళ్లు ఏర్పడిన విషయం ఆయన దష్టికి వచ్చింది. ఈ అంశంపై రాష్ట్ర స్థాయి చీఫ్ క్వాలిటీ కంట్రోల్ అధికారిని పెదపెంకి గ్రామానికి పంపించి క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టారు. తనిఖీల్లో ఐదు సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యతా లోపాలు ఉన్నట్లు వెల్లడైంది. క్వాలిటీ కంట్రోల్ అధికారులు సమర్పించిన నివేదిక ఆధారంగా సంబంధిత కాంట్రాక్టర్‌పై చర్యలు చేపట్టాలని శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆదేశించారు. ఈ సందర్భంగా పెదపెంకిలో జరుగుతున్న అభివద్ధి పనుల పురోగతిపై పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్‌తో పాటు పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం అధికారులతో సమీక్ష నిర్వహించారు. పెదపెంకిలో చేపట్టిన రోడ్లు, మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన మౌలిక సదుపాయాలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని, ప్రతి అభివద్ధి పనిలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

# సీఎం చంద్రబాబు విజన్‌ను తెలుగు జాతి ఎప్పటికీ మరిచిపోదు

### ఆగష్టు 1న భోగాపురం ఎయిర్‌పోర్టు జాతికి అంకితం

### సమాచార శాఖమంత్రి కొలుసు పార్థసారథి

**(అంకుశం, విజయనగరం, జూలై 28):**



సీఎం చంద్రబాబు విజన్‌ను తెలుగు జాతి ఎప్పటికీ మరిచిపోదని సమాచార శాఖమంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. విజయనగరంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఆగస్ట్ 1 న అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయంను ప్రధాని మోదీ జాతికి అంకితం చేయనున్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల ఆర్థిక అభివద్ధికి ఒక అధ్యాయంగా మారనుంది. ఇన్వెస్టర్స్ పెద్దఎత్తున చర్చించుకుంటున్నారు. భవిష్యత్తులో భోగాపురం ఎయిర్ పోర్ట్ మరింత విస్తరించనుంది. ఏపికి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉత్తరాంధ్ర మారనుంది. ఉత్తరాంధ్రలో 189 కొత్త ప్రాజెక్టులను ఆరు వేల కోట్లకు పై పెట్టుబడులతో ప్రారంభించారు. ఐదేళ్లలో 20 లక్షల మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయని వెల్లడించారు.

## భావి వైద్యుల్లో ప్రతిభా వికాసానికి

# వినూత్న అడుగు

### తొలిసారిగా 'ఇంటర్ కాలేజియేట్ కల్చరల్ మీట్

### వచ్చే నెల 12-14 వరకు రాష్ట్రస్థాయి సాంస్కృతిక మహోత్సవం

### ఎన్టీఆర్ యూనివర్శిటీ ఉపకులపతి చంద్రశేఖర్



# కె.హెచ్.ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపకులకు ఘనంగా సన్మానం !

**అంకుశం న్యూస్ ధర్మవరం జూలై 28** ధర్మవరం పట్టణంలోని స్థానిక కె.హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి బదిలీపై ఇతర కళాశాలలకు వెళ్లిన అధ్యాపకులకు మరియు బదిలీపై కే.హెచ్ ప్రభుత్వం డిగ్రీ కళాశాలకు విచ్చేసిన ఆయా బోధానాంశాల అధ్యాపక బృందానికి సాదరంగా స్వాగతం మరియు వీడ్కోలు ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. ప్రభాకర్ రెడ్డిగారు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ అధ్యాపకుల సేవలను కొనియాడుతూ శాలువా, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించి విద్యార్థుల అభివృద్ధికి చేసిన బోధనసీ,అధ్యాపకులు కళాశాలకు అందించిన సేవలను గుర్తుకు చేసుకొంటూ వారి సేవలు చిరస్మరణీయమని, కళాశాలకు చీూజ గ్రేడ్ దీం రావడానికి వారు చేసిన కృషి ఎనలేనిదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ " అధ్యాపకులు నేనున్న ఐదేళ్ల కాలంలో నాకు చాల సహాయకారిగా ఉండి కళాశాల అభివృద్ధి కోసం కృషిచేశారని తెలిపారు .మనకోసం కష్టపడి మనదగ్గరే ఉంటుండాని అనుకోవడం మంచిది కాదు. సమాజం కోసం కష్టపడితే భవిష్యత్తు లో సమాజం మన ఆలోచనలను గుర్తుపెట్టుకుంటుందని, అలాగే ఇతరులకు మార్గదర్శకులుగా ఉంటారని" కొనియాడారు. కార్యక్రమంలో కళాశాల పూర్వ అధ్యాపకులు ఎ. కిరణ్ కుమార్, డా.ఎస్.షమీ ఉల్లా, డా.బి.గోపాల్ నాయక్, డా.ఎస్.చిట్టమ్మ, డా.బి.త్రివేణి, శ్రీమతి.వెంకటలక్ష్మిలు మరియు ప్రస్తుత అధ్యాపక బృందం



డా ఎ.ఆదినారాయణ, డా. హెచ్ శివశంకర్, డా జె. సైకువా పర్వీన్, డా.హరిప్రసాద్, కె.మహేంద్ర రావు. పదోన్నతి మీద వచ్చిన టి సునీత, హెచ్. గంగరాజు, బి. హారతి, బి. రామకృష్ణ రెడ్డి ,సి వనిత, జి.డి.కె. సుప్రియ ఎస్.ఓబులపతి, ఎస్.జోష్నా, ఎస్.తాహిర్ అలీ,గంగా బోధన మరియు బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నట్లు గా కళాశాల ప్రిన్సిపాల్ డా కే ప్రభాకర్ రెడ్డి ఒక ప్రకటన లో తెలిపారు

## విజయ్ బాటలో ధనుష్...

**చెన్నై :** తమిళ చిత్రసీమలో స్టార్ హీరోల రాజకీయ అరంగేట్రం కొత్తేమీ కాదు. ఓఉఖీ, జయలలిత కాలం నుంచి నేటి విజయ్ వరకు ఎంతోమంది కోలీవుడ్ స్టార్స్ పొలిటికల్ ఎంట్రీ ఇచ్చి సంచలనం సృష్టించారు. ఇప్పుడు ఇదే బాటలో ధనుష్ కూడా అడుగులు వేస్తున్నారా? అంటే అవుననే సంకేతాలే కనిపిస్తున్నాయి.తాజాగా తన అభిమానులు నిర్వహించిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ధనుష్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు తమిళనాడు పొలిటికల్ సర్కిల్స్‌లో కాకరేపుతున్నాయి. తన ఫ్యాన్ బేస్‌ను ప్రత్యక్ష రాజకీయాల వైపు మళ్లించేందుకే ఆయన ఈ ప్లాన్ వేస్తున్నారనే చర్చ మొదలైంది.అభిమానులను ఉద్దేశించి ధనుష్ మాట్లాడూతూ.. ఇంతమంది ఒకే చోట కలవడం చిన్న విషయం కాదు. మీ ఐక్యతలో ఎంతో శక్తి ఉంది. ఆ శక్తిని కేవలం సినిమా వేడుకలకు, ఆడియో లాంచ్‌లకే పరిమితం చేయకండి. ఆ బలాన్ని ప్రజల సంక్షేమం కోసం ఉపయోగించండి. మీ మీ ప్రాంతాల్లోని ప్రజల కష్టాలను, వారి అవసరాలను తెలుసుకుని సహాయం చేయండి. మిమ్మల్ని చూసి నేను గర్వపడేలా మీ ఆర్గనైజేషన్ పనిచేయాలి అని పిలుపునిచ్చారు.

పైకి ఇది కేవలం సేవా కార్యక్రమాల పిలుపులా కనిపించినా.. దీని వెనుక పెద్ద పొలిటికల్ స్కెచ్ ఉందనేది పొలిటికల్ విశ్లేషకుల అభిప్రాయం. గతంలో విజయ్ కూడా అభిమానులను సామాజిక సేవా కార్యక్రమాల్లోకి దించి, ఆ తర్వాతే తమిళగ వెట్రి కజగం పార్టీని ప్రకటించారు.?

## ఏపీలో ఇప్పటికి 69 శాతం వర్షపాతం లోటు

-మొదటిపేజీ తరువాయి

గోదావరి, ప్రకాశం, అన్నమయ్య, కష్ణా, కడప జిల్లాల్లో వర్షాభావ పరిస్థితిలు నెలకొంటాయన్న అధికారులు. 2.78 లక్షల హెక్టార్లలో పత్తి, 1.07 లక్షల హెక్టార్లలో వరిపై ప్రభావం చూపిస్తుందన్న అధికారులు. శ్రీకాకుళం జిల్లా పరిధిలోనే వరి పంటకు ఎక్కువ నష్టం వాటిల్లే అవకాశం ఉందన్న అధికారులు. వంశధార నుంచి జలాలు తరలించి పంటలను కాపాడేలా ప్రయత్నించాలని సూచించిన సీఎం. రాష్ట్రంలో 122 హై రిస్క్ మండలాలను గుర్తించినట్లు తెలిపిన అధికారులు. హై రిస్క్ మండలాల్లో బోరు ఆధారంగా పంటలను కాపాడుకునే అంశాన్ని పరిశీలించాలని సీఎం ఆదేశం. ఆగస్ట్ 3 నుంచి అవగాహన కార్యక్రమాలు, వరికి ప్రత్యామ్నాయ పంటలపై దష్టి, అత్యవసర విత్తన ప్రణాళికను రూపొందించినట్లు తెలిపిన అధికారులు. ఫసల్ బీమా యోజన, వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం కింద ఈ నెల 31వ తేదీ వరకు నమోదు ప్రక్రియ కొనసాగుతుందని వివరించిన అధికారులు. వరి పంటకు ఆగస్ట్ 15 వరకు సమయం ఉందన్న అధికారులు. పశు గ్రాసానికి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టినట్లు వివరించిన అధికారులు. 5 నెలలకు సరిపడా 286.30 లక్షల మెట్రిక్ టన్నుల పశుగ్రాసం అందుబాటులో ఉంచామని వివరించిన అధికారులు. సమీక్షకు హాజరైన వ్యవసాయ, ఉద్యాన, హార్టికల్చర్, పశుసంవర్ధక, ఇరిగేషన్ శాఖల అధికారులు, జూమ్ ద్వారా సమీక్షకు మంత్రి అచ్చెన్నాయుడు హాజరయ్యారు.

# భావి వైద్యుల్లో ప్రతిభా వికాసానికి వినూత్న అడుగు

(అంకుశం, విజయవాడ, జూలై 28): భావి వైద్యుల్లో ప్రతిభా వికాసానికి ఎన్టీఆర్ యూనివర్శిటీ వినూత్నంగా తొలిసారి ముందడుగు వేసింది. ఇందులో భాగంగానే 'ఇంటర్ కాలేజియేట్ కల్చరల్ మీట్--2026' కర్టెన్ రైజర్ కార్యక్రమాన్ని విశ్వవిద్యాలయఉపకులపతి డా. పి. చంద్రశేఖర్, రిజిస్ట్రార్ డా. టి. సాయి సుధీర్ మంగళవారం విశ్వ విద్యాలయంలో సంయుక్తంగా ప్రారంభించారు. అనంతరం ఉపకులపతి డా. పి. చంద్రశేఖర్ మాట్లాడుతూ.. విద్యా ప్రమాణాల పెంపుతో పాటు విద్యార్థుల్లో దాగి ఉన్న కళా ప్రతిభ, సజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, జట్టు స్ఫూర్తి, సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి విశ్వవిద్యాలయం సమాన ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అనుబంధ మెడికల్, డెంటల్ కళాశాలల విద్యార్థులు తమ ప్రతిభను చాటుకోవడానికి, పరస్పరం అనుభవాలను పంచుకోవడానికి, ఆరోగ్యకరమైన పోటీ స్ఫూర్తిని పెంపొందించుకోవడానికి ఈ ఇంటర్ కాలేజియేట్ కల్చరల్ మీట్--2026 ఉత్తమ వేదికగా నిలుస్తుందన్నారు. తొలిసారిగా నిర్వహిస్తున్న ఈ సాంస్కతిక మహోత్సవం భావి వైద్యుల్లో ప్రతిభను వెలికితీయడమే కాకుండా సజనాత్మకత, స్నేహభావం, ఐక్యత, సాంస్కతిక విలువలను మరింత బలోపేతం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఈ కార్యక్రమం విశ్వవిద్యాలయం ప్రతిష్ఠాత్మక వార్షిక వేడుకగా రూపుదిద్దుకుంటుందని పేర్కొన్నారు. రిజిస్ట్రార్ డా. టి. సాయి సుధీర్ మాట్లాడుతూ, విద్యార్థుల సమగ్రాభివద్ధికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. సాంస్కతిక కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, సంభాషణా నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు, జట్టు భావన మరింత పెరుగుతాయని తెలిపారు. వైద్య విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసానికీ విశ్వవిద్యాలయం సమాన ప్రాధాన్యత ఇస్తోందని




స్పష్టం చేశారు. ఇంటర్ కాలేజియేట్ కల్చరల్ మీట్--2026 ను ఆగస్టు 12 నుంచి 14 వరకు గుంటూరు జిల్లా చినకాకానిలోని ఎన్ఆర్ఐ మెడికల్ కళాశాలలో నిర్వహించను న్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ రాష్ట్రస్థాయి సాంస్కతిక వేడుకల్లో సింగింగ్, క్లాసికల్ డ్యాన్స్, గ్రూప్ డ్యాన్స్, ఇన్‌స్ట్రుమెంటల్ మ్యూజిక్, మోనో యాక్టింగ్, క్విజ్, యోగాసనాలు తదితర విభాగాల్లో పోటీలు నిర్వహించను న్నారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఐ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ మరియు డైరెక్టర్ (రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్) డా. సూర్యప్రభ, డైరెక్టర్ (పబ్లికేషన్స్) డా. కె. సుధ, విశ్వవిద్యాలయ అధికారులు, సిబ్బంది, ఎన్ఆర్ఐ మెడికల్ కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రూ.2000 కోట్ల విలువైన భూమిని జప్తు నుంచి కాపాడుతాం

-- ఉప సభాపతి, అసెంబ్లీ ఫిర్యాదుల కమిటీ చైర్మన్ కె.రఘురామకృష్ణ రాజు

**(అంకుశం, అమరావతి, జూలై 28):**

విశాఖపట్నం జిల్లా గాజువాక నియోజకవర్గంలో దాదాపు రూ.2000 కోట్లు విలువ చేసే 174.43 ఎకరాల భూమిని బ్యాంకుల జప్తు నుంచి కాపాడేందుకు కషి చేస్తామని ఉప సభాపతి మరియు అసెంబ్లీ ఫిర్యాదుల కమిటీ చైర్మన్ కె.రఘు రామకష్ణ రాజు వెల్లడించారు. మంగళవారం అసెంబ్లీ కమిటీ హాల్లో ఆయన అధ్యక్షతన ఫిర్యాదుల కమిటీ సమావేశం జరిగింది.అనంతరం అసెంబ్లీ భవనంలోని ఆయన చాంబరులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఉప సభాపతి రఘురామ కష్ణ రాజు మాట్లాడుతూ ఏపీ రిఫ్రాక్టరీస్ సంస్థ పరిశ్రమ నెలకొల్పేందుకు 1981లో రాష్ట్ర ప్రభుత్వం 174.43 ఎకరాల భూమిని కేటాయించగా చేయగా ఆ సంస్థ దివాలా తీయడంతో ప్రస్తుతం ఆ భూమి జప్తునకు గురయ్యే ప్రమాదం ఏర్పడిందన్నారు.ఏపి రిఫ్రాక్టరీస్ సంస్థ భూములు మరియు విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ఆర్--కార్డులు(రీహాబిలిటేషన్ కార్డులు) అంశాలపై అసెంబ్లీ కమిటీ హాల్లో జరిగిన ఫిర్యాదుల కమిటీ సమావేశంలో సభ్యులందరితో కలిసి చర్చించామని పేర్కొన్నారు.దీనిపై ఆగస్టు మొదటి వారంలో ఉన్నతాధికారులు,బ్యాంకర్లతో మరోసారి ఫిర్యాదుల కమిటీ సమావేశం నిర్వహించి సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నం



చేస్తామనన్నారు. ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు,కొణతాల రామకష్ణ,గురజాల జగన్ మోహన్,విష్ణు కుమార్ రాజు తో కలిసి అసెంబ్లీ భవనంలోని ఆయన చాంబరులో మీడియా నిర్వహించారు. ఈమీడియా సమావేశంలో అసెంబ్లీ ఫిర్యాదుల కమిటీ సభ్యులు ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏపీ రిఫ్రాక్టరీస్ సంస్థ దివాలా తీయడంతో జాతీయ రహదారి--16 కి ఆనుకుని ఉన్న విలువైన భూములు కోల్పోయే ప్రమాదం ఏర్పడిందన్నారు.పరిశ్రమల ఏర్పాటు కోసం ఇచ్చిన భూమిని జప్తు చేసుకునేందుకు చేపడుతున్న ప్రక్రియపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నామన్నారు.అదే విధంగా స్టీల్ ప్లాంట్ కు భూములిచ్చిన వారి పునరావాసం కోసం ఇచ్చిన ఆర్--కార్డులకు సంబంధించి 1203 మందికి రెగ్యులరైజేషన్ పెండింగ్ లో ఉంచారని వారందరినీ రెగ్యులరైజ్ చేయాలని కోరుతున్నామని శ్రీనివాసరావు చెప్పారు. ఇంకా ఈసమావేశంలో కమిటీ సభ్యులు మరియు శాసన సభ్యులు కొణతాల రామకష్ణ, గురజాల జగన్ మోహన్,విష్ణు కుమార్ రాజు పాల్గొన్నారు.

## తెగుళ్లను తట్టుకునే కంది రకాల సాగుపై దృష్టి సారించండి




**రాప్తాడు అంకుశం న్యూస్ జూలై 28** రైతులు ఆధునిక సాగు పద్ధతులు, తెగుళ్లను తట్టుకునే రకాలను ఎంచుకోవడం ద్వారా పంట నష్టాలను నివారించుకోవచ్చని హైదరాబాద్ నామ్ కేంద్ర ప్రధాన శాస్త్రవేత్తలు నిర్మల, శ్రీకాంత్, మురళీకృష్ణ సూచించారు. మంగళవారం రాప్తాడు మండలం ప్రసన్నాయనపల్లి గ్రామ పరిధిలోని పంట పొలాలను మండల వ్యవసాయ అధికారి ఎస్. కృష్ణచైతన్య, ఆధ్వర్యంలో వారు ఇతర వ్యవసాయ శాస్త్రవేత్తలతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా నామ్ ప్రధాన శాస్త్రవేత్తలు నిర్మల, శ్రీకాంత్, మురళీకృష్ణ మాట్లాడుతూ... కంది పంటను ఆశించే ఎండు తెగులు, గొడ్డు తెగుళ్లను సమర్థవంతంగా తట్టుకునే పీ.ఆర్.జీ-176 (ఉజ్వల), ఎల్.ఆర్.జి-105 (కృష్ణ) వంటి మేలైన రకాలను రైతులు సాగు చేసుకోవాలని కోరారు. విత్తే ముందు ప్రతి కిలో విత్తనానికి 3 గ్రాముల చొప్పున ట్రైకోడెర్మా విరిడి లేదా మాంకోజెబ్ కలిపి విత్తన శుద్ధి చేసుకోవడం వల్ల ప్రారంభ దశలోనే తెగుళ్లను అరికట్టవచ్చన్నారు. అలాగే పంటలో నల్లి పురుగు నివారణకు లీటరు నీటికి 3 గ్రాముల వెట్టబుల్ సల్ఫర్ పిచికారీ చేయాలని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో రేకులకుంట ప్రధాన శాస్త్రవేత్త మల్లీశ్వరి, ఏడీఏ విద్యావతి కూడా పాల్గొని పంటల పరిస్థితిని సమీక్షించారు. ఆ తర్వాత రెడ్డిపల్లి కేవీకే శాస్త్రవేత్త మాధవి గొందిరెడ్డిపల్లి గ్రామంలోని వర్షాధార వేరుశనగ పంటను సందర్శించి రైతులకు యాజమాన్య సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు సుజిత, రంజిత, ఆర్ఎస్‌కే సిబ్బంది సోనియా, రాజు మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.

## హిందువులంతా ఏకమైతేనే దేశాభివృద్ధి- నాగానంద సరస్వతి మహారాజ్



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జులై 28:** కులాలకతీతంగా హిందువులంతా సంఘటితం కావాలని హిందువులు బలంగా ఉన్నప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని శృంగ వృక్షం దత్త పీఠాధిపతి సాయి దత్త నాగానంద సరస్వతి మహారాజ్ అన్నారు.శృంగవృక్షం నుంచి పిఠాపురం వరకు శిష్య బృందంతో కలిసి నాగానంద సరస్వతి మహారాజ్ చేపట్టిన పాదయాత్ర సోమవారం తూర్పుగోదావరి జిల్లా అనపర్తికి చేరింది.ఈ సందర్భంగా నాగానంద సరస్వతికి భక్తులు, కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాగానంద సరస్వతి మాట్లాడుతూ హిందుత్వం ప్రతి గడపగడపకు చేరేందుకు ప్రజలను చైతన్యవంతం చేయడానికి పాదయాత్ర నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ఏటా నాలుగు రోజులపాటు పాదయాత్ర చేపట్టినట్లు చెప్పారు. బుధవారం నాటికి పిఠాపురం దత్తక్షేత్రం చేరుకుంటామని దత్త క్షేత్రం లో జరిగే గురు పౌర్ణమి వేడుకల్లో పాల్గొంటామని ఆయన తెలిపారు.హిందూ ధర్మ పరిరక్షణ కోసం శృంగవృక్షం దత్త పీఠం నుంచి పిఠాపురం ప్రసిద్ధ దత్తక్షేత్రం వరకు పాదయాత్ర చేపట్టినట్టు చెప్పారు.

## ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం సందర్భంగా 2కే రన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకట ప్రసాద్....




**అంకుశం న్యూస్, అనంతపురం, జూలై : 28** నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ ఆధ్వర్యంలో కార్యక్రమం ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి, కూటమి నాయకులు వందలాదిగా పాల్గొన్న విద్యార్థులు, నగర వాసులు టవర్ క్లాక్ వద్ద వ్యాయామంతో ఆకట్టుకున్న యువత మొక్కలు పెంచేలా అవగాహన కల్పిస్తూ




2కే రన్ రన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ఎల్-నినో వంటి వాతావరణ పరిస్థితులు చూస్తున్నాం. ఎమ్మెల్యే దగ్గుపాటి ఇలాంటి వాటిని ఎదుర్కోవాలంటే మొక్కలు పెంచడమే ఏకైక మార్గం పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి ప్రతి ఇంటి ముందు చెట్టు ఉండాలి..ప్రతి సంస్థ వద్ద చెట్లు కనిపించాలి విద్యార్థులు, యువత దీనిపై అవగాహన

కల్పించాలి స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కోసం ప్రతి 3శనివారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం గత ప్రభుత్వంలో ఇలాంటి వాటి మీద నిర్లక్ష్యం వహించారు అంతే కాకుండా లక్షల టన్నుల చెత్త పెట్టి పోయారు ఆ చెత్త నుంచి సంపద తయారు చేస్తున్నాం ఫ్రెష్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేయబోతున్నామన్నాడు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్.

# దేశ ఎగుమతి వృద్ధి లో ప్రతి జిల్లా నుభాగస్వామ్యంచేయడమే లక్ష్యం

**దేశవ్యాప్తంగా734 జిల్లాలలో ఎగుమతి సామర్థ్యం గల ఉత్పత్తులు సేవలను గుర్తించిన కేంద్రం**

**ఎన్టీఆర్ జిల్లా కొండపల్లి బొమ్మల సామర్థ్యం డీఈపీసీలో సంప్రదింపుల ద్వారా అంచనా**

**ఎంపీ చిన్ని ప్రశ్నకు వాణిజ్యం పరిశ్రమల శాఖ మంత్రి జితిన్ ప్రసాద సమాధానం**

**అంకుశం ప్రతినిధిన్యూ ఢిల్లీ జూలై 28** ఆంధ్రప్రదేశ్‌లోని జిఐఎల్-ట్యాగ్ గల కొండపల్లి టాయ్స్ క్లస్టర్‌కు సంబంధించి ముడి పదార్థాల లభ్యత, ఎగుమతి పరిమితులు మరియు సరఫరా-గొలుసు అవసరాలకు సంబంధించి 'జిల్లాలను ఎగుమతి కేంద్రాలుగా' (ణజుౣ) చొరవ కింద ఏదైనా అంచనా మరియు , దాని వివరాలు మరియు కనుగొన్న విషయాలు, కాకపోతే, దానికి గల కారణాలు;మరియు మూడు సంవత్సరాలలో జిల్లాలను ఎగుమతి కేంద్రాలుగా, ఒక జిల్లా ఒక ఉత్పత్తి మరియు ఇతర కేంద్ర ఎగుమతి ప్రోత్సాహక పథకాల కింద కొండపల్లి బొమ్మల ప్రోత్సాహం కోసం మంజూరు చేయబడిన, విడుదల చేయబడిన మరియు వినియోగించబడిన నిధుల వివరాలపై మరియు ఆంధ్రప్రదేశ్‌లో కొండపల్లి టాయ్స్ కోసం ప్రభుత్వం ఒక ఉమ్మడి సౌకర్య కేంద్రం, రూపకల్పన మరియు పరీక్షా ప్రయోగశాల లేదా ఎగుమతి సౌకర్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ప్రతిపాదిస్తోందా, అలా అయితే, ప్రతిపాదిత కాలపరిమితితో సహా దాని వివరాలు;గత మూడు సంవత్సరాలలో కొండపల్లి కళాకారుల (ఇ) కోసం నిర్వహించిన డిజైన్ అభివృద్ధి కార్యక్రమాలు, టెక్నాలజీ




ఉన్నతీకరణ వర్క్‌షాప్‌లు మరియు ఎగుమతి ప్రోత్సాహక కార్యక్రమాల వివరాల పై కేంద్ర వాణిజ్య మరియు పరిశ్రమల మంత్రిత్వ శాఖను ఎంపీ కేశినేని చిన్ని ప్రశ్నించారు దీనికి వాణిజ్య మరియు పరిశ్రమల మంత్రిత్వ శాఖలో రాష్ట్ర మంత్రి జితిన్ ప్రసాద సమాధానమిచ్చారు

ఈ సందర్భంగా కేంద్ర మంత్రి జితిన్ ప్రసాద మాట్లాడుతూ వాణిజ్య శాఖ యొక్క 'జిల్లాలను ఎగుమతి కేంద్రాలుగా' (ణజుౣ) అనే కార్యక్రమం, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (ణ+ఖీ) ద్వారా అమలు చేయబడుతోంది. ఇది దేశ ఎగుమతి వృద్ధిలో ప్రతి జిల్లాను ఒక క్రియాశీల భాగస్వామిగా చేయడం ద్వారా ఎగుమతి ప్రోత్సాహక ప్రయత్నాలను వికేంద్రీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమం క్రింద అన్ని రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలలో రాష్ట్ర ఎగుమతి ప్రోత్సాహక కమిటీలు (ూజూజలు) మరియు జిల్లా స్థాయిలో జిల్లా ఎగుమతి ప్రోత్సాహక కమిటీలు (ణజూజలు) రూపంలో ఒక సంస్థాగత యంత్రాంగం స్థాపించబడింది. వీటికి జిల్లా కలెక్టర్/మేజిస్ట్రేట్ అధ్యక్షత వహిస్తారు అని తెలిపారు దేశవ్యాప్తంగా 734 జిల్లాల్లో ఎగుమతి సామర్థ్యం గల ఉత్పత్తులు, సేవలను గుర్తించడం జరిగింది. అలాగే, 590 జిల్లాల కోసం ముసాయిదా జిల్లా ఎగుమతి కార్యాచరణ ప్రణాళికలను (ణజూూాం) సిద్ధం చేశారు. డిఇహెచ్ (ణజుౣ) చొరవ, పరిశ్రమల ప్రోత్సాహం మరియు అంతర్గత వాణిజ్య శాఖ యొక్క 'ఒక జిల్లా ఒక ఉత్పత్తి' (ూణఉూ) చొరవకు అనుబంధంగా ఉండి, ూణఉూ చొరవ కింద గుర్తించిన ఉత్పత్తుల ఎగుమతులను ప్రోత్సహించడానికి ఒక కార్యాచరణ అందిస్తుంది అని అన్నారు

**ణజుౣ చొరవ కింద చేపట్టాల్సిన పనులలో ఇవి ఉన్నాయి:**

సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ యొక్క సాంప్రదాయ పరిశ్రమల పునరుజ్జీవన నిధి పథకం (ూఖీఖ=ఖ×)తో సహా, కొనసాగుతున్న కేంద్ర మరియు రాష్ట్ర పథకాల నుండి కొండపల్లి బొమ్మల క్లస్టర్ మద్దతు పొందుతోంది. ఈ పథకం కింద, ఉమ్మడి సౌకర్యం మరియు ఉమ్మడి ఉత్పత్తి మౌలిక సదుపాయాలు, టూల్-కిట్లు, నైపుణ్యాభివృద్ధి మరియు మార్కెట్ అనుసంధాన మద్దతు కోసం నిబంధనలతో కొండపల్లి చెక్క బొమ్మల క్లస్టర్ ఆమోదించబడింది అని తెలిపారు

# త్రాగునీటికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి





**ఎల్.నినో ప్రభావంతో చాలావరకు జిల్లాలో నీటికి సంబంధించి సమస్యలు ఉంటాయి..**

**రాబోయే ఆగస్టు నెలలో త్రాగునీటి కోసం హెచ్.ఎల్.సి నుంచి కొంత నీళ్లు రావడానికి అవకాశాలు ఉన్నాయి..**

**అనంతపురం జిల్లాలో కొత్తగా ఎట్టి పరిస్థితులోనూ వరి పంట సాగు చేయవద్దు..**

**రైతులకు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ విన్నపం**

**కణేకల్ చెరువును పరిశీలించిన జిల్లా కలెక్టర్..**

**అంకుశం న్యూస్‌అనంతపురం, జూలై 28 :** అనంతపురం జిల్లా లోఈసారి వర్షాభావంతో ఎల్.నినో ప్రభావం వలన చాలావరకు జిల్లాలో నీటికి సంబంధించి సమస్యలు ఉంటాయని, కాబట్టి మొదటి ప్రాధాన్యత త్రాగునీటికి ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. మంగళవారం కనేకల్ మండల కేంద్రం వద్దనున్న కనేకల్ చెరువును జిల్లా కలెక్టర్ పరిశీలించారు.

- ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈరోజు కనేకల్ చెరువును, హెచ్.ఎల్.సిలో త్రాగునీటి పరిస్థితి పరిశీలించడం జరిగిందన్నారు. మనకు రాబోయే ఆగస్టు నెలలో కొంతవరకు త్రాగునీటి కోసం కొంత నీళ్లు రావడానికి అవకాశాలు ఉన్నాయన్నారు. కాబట్టి రైతులకి అందరికీ కూడా విన్నపం ఏంటంటే.. ఈసారి వర్షాభావంతో ఎల్.నినో ప్రభావం వలన చాలావరకు జిల్లాలో నీటికి సంబంధించి సమస్యలు ఉంటాయని, కాబట్టి హెచ్ఎల్‌సి నుంచి వచ్చిన నీళ్లు కావచ్చు, అదే కాకుండా వర్షం నుంచి వచ్చిన నీళ్లు కావచ్చు ఇవన్నీ కూడా మొదటి ప్రాధాన్యత త్రాగునీటికి ఇస్తామని తెలిపారు. రైతులు మైక్రో ఇరిగేషన్ ద్వారా పంట పండించాలని, ఎట్టి పరిస్థితులోనూ వరి అన్నది తగ్గించాలని కోరుతున్నామన్నారు. ఎందుకంటే వరి లాంటి పంటల ద్వారా మనకు చాలా ఎక్కువ నీళ్లు వాడాల్సిన అవసరం వస్తుందని, ఒకవేళ వరి వేసుకున్న వాళ్ళు ఉన్నట్లయితే, దయచేసి ఆల్టర్నేట్ ప్రత్యామ్నాయంగా వెట్టింగ్ అండ్ డ్రైయింగ్ (ఏడబ్ల్యూడీ టెక్నిక్) వాడాలని, దాంతో నీటి వాడకం యూసేజ్ చాలావరకు సుమారుగా ఒక 40-50 శాతం వరకు తగ్గించడానికి అవకాశాలు ఉన్నాయని, వాటిని ఉపయోగించాలని కోరుతున్నామన్నారు. కొత్తగా ఎవరు కూడా దయచేసి వరి పంటలు అనంతపురం జిల్లాలో వేసుకోవద్దని కోరుతున్నామని తెలిపారు. హెచ్ఎల్‌సి పరిధిలో ఒకవేళ మనకు త్రాగునీటి కోసం ఎప్పటినుంచి అయితే నీటి కేటాయింపు వస్తాయో అప్పటినుంచీ ఖచ్చితంగా రెవెన్యూ, పోలీస్ అండ్ ఇరిగేషన్ సిబ్బందిలతో కలుపుకొని టాస్క్ ఫోర్స్ పెట్టడం జరుగుతుందన్నారు. ఎందుకంటే ఆ సమయంలో ఎట్టి పరిస్థితులో ఎవరు కూడా దయచేసి కొత్తగా మోటార్లు పెట్టుకొని కెనాల్స్ నుంచి నీళ్లు తీసుకెళ్లడానికి అవకాశాలు లేవన్నారు.?ఈ సంవత్సరం ఎల్.నినో ప్రభావం వలన వర్షంతో చాలా ఇబ్బందులు ఉన్న సమయంలో దయచేసి ప్రతి ఒక్క రైతు, ప్రతి ఒక్కరూ దీనికి సహకరించాలని కోరుతున్నామని తెలిపారు. జిల్లాలో సత్యసాయి స్కీమ్, రకరకాల ఆర్డబ్ల్యూఎస్ స్కీమ్స్, పిఏబీఆర్, అదేవిధంగా చిన్న చిన్న రిజర్వాయర్లు జిల్లాలో ఉన్నాయని, ఇవన్నీ నింపగలిగితేనే సుమారుగా అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలలో ఒక 800 గ్రామాలకి మనం నీళ్ళు ఇవ్వడానికి ఉంటుందన్నారు. కాబట్టి అత్యధిక ప్రాధాన్యతగా ఏవైనా నీరు వచ్చినా కూడా ఆ నీటిని 100 శాతం త్రాగునీరుగా వాడుకోవడానికే ప్రయత్నం చేస్తున్నామని, ఇందుకు అనంతపురం జిల్లాలో ఉన్న ప్రతి ఒక్కరు కూడా సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎల్.సి ఎస్ఈ సుధాకర్ రావు, తహసీల్దార్ బ్రహ్మయ్య, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సమన్వయంతో ముందుకు సాగుదాం...
# ప్రభుత్వ విజయాలను ప్రతి ఇంటికి తీసుకెళ్దాం

## నాయకులు, కార్యకర్తలు ప్రజల మధ్యే ఉండాలి-మంత్రి వాసంశెట్టి సుభాష్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జులై 28:** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అభివృద్ధి - సంక్షేమ ఫలాలను ప్రజలకు చేరవేయడంలో పార్టీ శ్రేణులు కీలక పాత్ర పోషించాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. నాయకులు, కార్యకర్తలు పరస్పర సమన్వయంతో ముందుకు సాగి ప్రభుత్వ విజయాలను ప్రతి ఇంటికి చేర్చాలని పిలుపునిచ్చారు. ప్రతినెలా ఒక ఎమ్మెల్యే నివాసంలో నిర్వహిస్తున్న సమన్వయ సమావేశం మంగళవారం కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు స్వగృహంలో జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రం మళ్లీ అభివృద్ధి బాట పట్టిందన్నారు. గత ఐదేళ్లలో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన వైసీపీ ప్రభుత్వం అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. పరిశ్రమలు రాష్ట్రాన్ని వీడిపోయాయని, యువత ఉపాధి అవకాశాలు కోల్పోయారని, రైతులు, ఉద్యోగులు, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. విధ్వంసం చేయటం సులువని, అభివృద్ధి చేయడానికి ఎంతో దూరదృష్టి కావాలని మంత్రి అన్నారు. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. రాష్ట్రంలో విద్య, వైద్యం, వ్యవసాయం, మౌలిక సదుపాయాలు, మహిళా సాధికారత,



ఉపాధి కల్పన వంటి రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నామని చెప్పారు. "తల్లికి వందనం", మెగా పీటీఎం, పెట్టుబడుల ఆకర్షణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి కార్యక్రమాలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతున్నాయని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. సోషల్ మీడియా, ఇంటింటి ప్రచారం, గ్రామస్థాయి సమావేశాల ద్వారా ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. జగన్ పాలనలో నిలిచిపోయిన అభివృద్ధి పనులు తిరిగి ప్రారంభమయ్యాయని, కోనసీమ జిల్లాకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ రహదారులు, విద్యా సంస్థలు, వైద్య సేవలు, వ్యవసాయ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ సమావేశంలో పార్టీ విప్, ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు, మండపేట శాసనసభ్యులు వేగుళ్ల జోగేశ్వరరావు, అమలాపురం శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తుల సాయి, జిల్లా ప్రధాన కార్యదర్శి అందం పల్లంరాజు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, రాజోలు ఇన్‌చార్జి గొల్లపల్లి అమూల్య, తెదేపా సీనియర్ నాయకులు, పి.గన్నవరం నియోజకవర్గ టూ-మెన్ కమిటీ సభ్యులు మోకా ఆనంద్ సాగర్, డి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రీ-సర్వే పనుల వేగవంతానికి మండలాలకు ల్యాప్‌టాప్‌ల పంపిణీ

**డిసెంబర్ 31, నాటికి రీ-సర్వే పనులన్నీ పూర్తి కావాలి**

**జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్**



**అంకుశం ప్రతినిధిపుట్టపర్తి జూలై 28:** జిల్లాలో భూముల రీ-సర్వే ప్రక్రియను వేగవంతంగా మరియు అత్యంత నాణ్యతతో పూర్తి చేయడానికి అవసరమైన చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ తెలియజేసరు. ఇందులో భాగంగా డీఎస్ఎస్ఎల్ఆర్ (ఙూూ=) కార్యాలయం నుండి నూతనంగా మంజూరైన ల్యాప్‌టాప్‌లను జిల్లాలోని అన్ని మండలాలకు కేటాయించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ కలసి మండల సర్వేయర్లకు ఈ ల్యాప్‌టాప్‌లను స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల సర్వేయర్లకు జిల్లా కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ అందించిన కీలక సూచనలు... పంపిణీ చేసిన ల్యాప్‌టాప్‌లను కేవలం రీ-సర్వే సంబంధిత అధికారిక పనులకు మాత్రమే ప్రత్యేకంగా వినియోగించాలి.రీ-సర్వే పనుల్లో పురోగతి సాధిస్తూ, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత సమయంలోగా చేరుకోవాలి.ప్రతిరోజూ క్షేత్రస్థాయిలో నిర్వహించిన రీ-సర్వే వివరాలకు సంబంధించిన వెక్టరైజేషన్ ప్రక్రియను ఎప్పటికప్పుడు, అదే రోజు పూర్తి చేయాలి.జిల్లా వ్యాప్తంగా రీ-సర్వే పనులన్నింటినీ 2026 డిసెంబర్ 31 నాటికి పక్కా ప్రణాళికతో, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలి. ఈ కార్యక్రమంలో జిల్లా రీసర్వే ఎడి విజయశాంతి ,అధికారులు, మండల సర్వేయర్లు మరియు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపీ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన వక్ఫ్ సవరణ బిల్లును ఆల్ ఇండియా తంజీమ్ ఏ ఇన్సాఫ్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది.

**అంకుశం న్యూస్, అనంతపురం, జూలై : 28**



1947లో విభజన సమయంలో మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ ఢిల్లీలోని జామా మసీద్ మెట్లపై నిలబడి ముస్లింలను ఉద్దేశించి ఈ దేశం మనది ఈ మట్టి మనది అని చారిత్రక ప్రసంగాన్ని చేశారు. కేంద్రం తెచ్చిన బిల్లు దశాబ్దాలుగా ఉన్న ఇటువంటి చారిత్రక ప్రార్థన స్థలాలు ఆస్తుల ప్రయోజనాలపై అనుమానాలు రేకెత్తిస్తుందని విమర్శించారు. ఈ సవరణ బిల్లు ద్వారా వక్ఫ్ బోర్డుల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసి, ముస్లిం వర్గానికి చెందిన ఆస్తులను స్వాధీనం చేసుకోవడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. వక్ఫ్ ఆస్తులు ప్రభుత్వం ఇచ్చినవి కావు పూర్వీకులు సమాజ శ్రేయస్సు మతపరమైన ప్రయోజనాల కోసం దానం చేసిన భూములని ప్రభుత్వం దృష్టికి తీసుకు వస్తున్నాము. వక్ఫ్ ఆస్తుల రక్షణ, మైనార్టీల హక్కులు మరియు రాజ్యాంగబద్ధమైన స్వయం ప్రతిపత్తిని కాపాడాలని డిమాండ్ చేస్తున్నాము. సి. జాఫర్ ఆల్ ఇండియా తంజీం ఏ ఇన్సాఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంధ్ర ప్రదేశ్.

## అభివృద్ధి,సంక్షేమంలో దూసుకుపోతున్న ఎమ్మెల్యే నల్లమిల్లి



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జులై:** రెండేళ్ల కాలంలో అనపర్తి నియోజకవర్గం లో రూ.1246 కోట్ల అభివృద్ధి, సంక్షేమం మేళవించి సుపరిపాలన అందించడం జరిగిందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. బిక్కవోలు మండలం తొస్సిపూడి లో సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న రెండేళ్ల నమ్మకం అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, అనపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి పాల్గొని రెండేళ్లలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన పథకాలను ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. అనంతరం ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ రోడ్ల విషయమై కొంతమంది ప్రజలని ఇప్పుడే అడగగా సంపూర్ణమైన సంతృప్తి వ్యక్తం చేశారని ఎమ్మెల్యే చెప్పారు. సూపర్ సిక్స్ లో మిగిలిన హామీలు కూడా తొందర్లోనే మొదలు పెట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే చెప్పారు. ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తం చేసి వెళ్లిపోయిన జగన్మోహన్ రెడ్డికి కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ జుత్తుక సూర్యకుమారి, జనసేన పార్టీ నేత రావాడ నాగు, అనపర్తి నియోజకవర్గం టిడిపి మహిళా అధ్యక్షురాలు పోతంశెట్టి సుభాషిణి, వెలుగుబంటి సత్తిబాబు, కర్రి వెంకట రామారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల తనిఖీ చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి చెన్న కేశవ ప్రసాద్

**అంకుశం న్యూస్ ధర్మవరం జూలై 28** సత్య సాయి జిల్లా డి ఐ ఇ ఓ చెన్న కేశవ ప్రసాద్ మంగళవారం ధర్మవరం బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాల తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ విద్యార్థినిలకు రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత విద్యా విలువలు భోదించే విద్యా విధానం గురించి తెలియజేసారు ఇంటర్ ప్రథమ, ద్వితీయ విభాగల వారు ప్రభుత్వం అందించే ఉచిత విద్యా విధానం ప్రయివేటుకళాశాల లకు ధీటుగా ఏర్పాటు చేసారని బాలికలు శ్రద్ధ గ్షc చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధించి రికార్డులు సృష్టించా లన్నారు. ఈ కార్యక్రమం లో ఇంకా ప్రిన్సిపాల్ శ్రీమతి ఎమ్. వనిత వాణి,విద్యా శాఖ సహాయకులు . మారుతీ రావు తదితరులు. మరియూ అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియూ విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు

# విద్యా శాఖ మంత్రి లోకేష్ రాజీనామా చేయాలి-మాజీ ఎమ్మెల్యే






రాజమండ్రి నిరసన దీక్షలోపాల్గొన్న వైయస్ఆర్ సిపి యువజన,విద్యార్థి విభాగం నాయకులు

జెండా ఊపి కార్యక్రమం ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే సత్తి

**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జులై 28:** ఆంధ్రప్రదేశ్ లో డి.ఎస్.సి ఉపాధ్యాయ ఉద్యోగాల నియామకాలలో జరిగిన అవకతవకలకు బాధ్యత వహించి ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని అనపర్తి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి డిమాండ్ చేశారు. వైయస్ఆర్ సిపి పిలుపు మేరకు మంగళవారం రాజమండ్రిలో పార్టీ యువజన విభాగం, విద్యార్థి విభాగం జరిపిన నిరసన ర్యాలీకి అనపర్తి నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షుడు పడాల దుర్గారెడ్డి (ఆర్కే) ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున యువజన, విద్యార్థి విభాగం నాయకులు తరలి వెళ్లారు. ఈ ర్యాలీని నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అనపర్తిలో వైయస్ఆర్ సిపి కార్యాలయం వద్ద జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ...కూటమి ప్రభుత్వం వచ్చాక విద్యార్థులకు సంబంధించి ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లించక విద్యార్థులు అవస్థలు పడుతున్నారని వెంటనే ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లించాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇటీవల జరిగిన మెగా డీఎస్సీలో స్పోర్ట్స్ కోటాలో ఒక ప్రత్యేక జీవో జారీ చేసి తన అనుయాయులను విద్యాశాఖ మంత్రి లోకేష్ ఉద్యోగాలలో నియమించి వెంటనే మరలా ఆ జీవో రద్దు పరిచారని ఇలాంటి సంఘటన గతంలో ఏ ఉద్యోగ నియామకాలలో జరగలేదని, నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలకు ఉద్యమం చెలరేగి ఉద్యమకారుల డిమాండ్ మేరకు కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారని, ఈ రాష్ట్రంలో డీఎస్సీ నియామకాలలో జరిగిన అవకతవకలకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నైతిక బాధ్యత వహించే రాజీనామా చేసి విలువలకు కాపాడాలని డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, రాష్ట్ర పోలింగ్ బూత్ కమిటీల విభాగం సంయుక్త కార్యదర్శి బొడ్డు ముత్యాలరావు, యెంద్రు రామారావు, బిక్కవోలు పెదపూడి మండల పార్టీ కన్వీనర్లు పోతుల ప్రసాదరెడ్డి, గుత్తుల వెంకటరమణ, రంగంపేట బిక్కవోలు మండలాల యువజన విభాగం కన్వీనర్లు పేపకాయల మణికంఠ, ఎస్ వి వి సూర్యనారాయణ రెడ్డి (పెద్ద), నియోజకవర్గం ఎస్సీ సెల్ కన్వీనర్ సాంబత్తుల చంటి, జిల్లా పార్టీ కార్యదర్శి పివివి సత్యనారాయణ రెడ్డి, కాపవరం మాజీ సర్పంచ్ సత్యంశెట్టి వెంకటరమణ, పార్టీ నాయకులు నల్లమిల్లి త్రినాధ రెడ్డి, సత్తి హరిప్రసాదరెడ్డి, కుతుకులూరు మాజీ సర్పంచ్ సబ్బెళ్ళ నాగిరెడ్డి, నియోజకవర్గం బిసి సెల్ కన్వీనర్ కొండేటి భీమేష్, అనపర్తి మండల సోషల్ మీడియా కన్వీనర్ గొలుగూరి దుర్గారెడ్డి, అనపర్తి పట్టణ సోషల్ మీడియా కన్వీనర్ సత్తి శ్రీనివాసరెడ్డి, పార్టీ తోటకూర లోవరాజు లతో పాటు పలువురు విద్యార్థి యువజన విభాగం నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలి






అనంతపురంలో కదంతొక్కిన యువత విద్యార్థులు

మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి....

**అంకుశం న్యూస్,అనంతపురం, జూలై : 28** రాష్ట్ర మంత్రి నారా లోకేష్ డీఎస్సీలో అక్రమాలకు పాల్పడ్డారని యువత జీవితాలతో చెలగాటమాడారని వెంటనే మంత్రి పదవికి రాజీనామా చేయాలని వైఎస్ఆర్సిపి అనంతపురం జిల్లా శాఖ అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి డిమాండ్ చేశారురాష్ట్రంలో దగాపడ్డ డీఎస్సీ అభ్యర్థులకు అండగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురంలో వైఎస్ఆర్సీపీ యువజన,

**విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ**

ప్రభుత్వ సర్వజనాస్పత్రి ఎదురుగా ఉన్న అనంత వెంకటరెడ్డి విగ్రహం వద్ద నుంచి సప్తగిరి సర్కిల్ వరకు ర్యాలీ ర్యాలీలో పాల్గొన్న వైఎస్ఆర్సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత



వెంకటరామిరెడ్డి, పార్లమెంట్ పరిశీలకులు నరేష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు విశ్వేశ్వరరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, రాయదుర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్, ప్రజాప్రతినిధులు, వైసీపీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గాల నేతలు, కార్యకర్తలు డీఎస్సీ నియామకాల్లో అక్రమాలు జరిగాయంటూ ఆగ్రహం డీఎస్సీలో స్పోర్ట్స్ కోటా పేరుతో భారీ కుంభకోణం జరిగిందని ఆరోపణఅక్రమాలపై తక్షణం సీబీఐ విచారణ చేయించాల్సిందేనని డిమాండ్ డీఎస్సీ అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలన్న వైఎస్ఆర్సీపీ నేతలు నిరుద్యోగ భృతి, ఫీజురీయింబర్స్‌మెంట్‌పై గళం విప్పిన విద్యార్థులు, యువత ప్రతి నిరుద్యోగికి నెలకు రూ.3 వేలు చొప్పున ఇస్తామన్న నిరుద్యోగ భృతి రెండేళ్లుగా ఎందుకివ్వలేదు? అంటూ సూటి ప్రశ్న ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలు తక్షణం విడుదల చేయాలని వైసీపీ నాయకులు డిమాండ్ చేశారు.

## ఇంటింటికీ కూటమి ప్రభుత్వం కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్!

ధర్మవరం దుర్గానగర్ లో అభివృద్ధి, సంక్షేమాన్ని వివరిస్తూ ముందుకు సాగిన పరిటాల శ్రీరామ్

పలు చోట్ల సమస్యలు తెలుసుకుని పరిష్కారం దిశగా అడుగులు

వైసీపీ పాలనలో అడుగుకో గుంత అంటూ శ్రీరామ్ విమర్శలు





**అంకుశం న్యూస్ ధర్మవరం జూలై 28** గత ఐదేళ్ల వైసీపీ పాలనకు.. ఈ రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనకు తేడాను ప్రజలు గుర్తిస్తున్నారని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం పట్టణంలోని 31వ వార్డు దుర్గానగర్ లో ఇంటింటికీ కూటమి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. కాలనీలోని శ్రీరాముల వారి ఆలయం వద్ద శ్రీరామ్ కు స్థానిక నాయకులు, కాలనీ వాసులు ఘన స్వాగతం పలికారు. నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్తూ రెండేళ్లలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. కరపత్రాలు అందజేస్తూ.. సంక్షేమ పథకాలు అందుతున్నాయా సమస్యలు ఏమైనా ఉన్నాయా అని తెలుసుకుంటూ ముందుకు సాగారు. దుర్గానగర్ లో ఎక్కువగా విద్యుత్ తీగలు కిందివరకు ఉన్నాయని స్థానికులు శ్రీరామ్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఆయన విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడారు. సుమారు 20ఏళ్ల క్రితం వేసిన పోల్స్ ఉండటం వలన అవి దెబ్బతినడం, విద్యుత్ తీగలు కిందకు రావడం వంటివి జరుగుతున్నాయన్నారు. ఈ సమస్యలకు వెంటనే పరిష్కారం చూపాలని శ్రీరామ్ సూచించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ రెండేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. గత ఐదేళ్లలో పడిన ఇబ్బందులను కూడా ప్రజలు ప్రస్తావిస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో అడుగుకో గుంత కనిపించేదన్నారు. 10నిమిషాల ప్రయాణానికి గంట సమయం పట్టేదన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో పవన్ కళ్యాణ్ సహకారంతో రోడ్ల మరమ్మత్తు చేయడం, కొత్త రోడ్లు వేయడం వంటివి చేశామన్నారు. దీనిపై ప్రజలు ఎంతో సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఎంతో కృషి చేస్తూ రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొస్తున్నారన్నారు. దీని వలన నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు వస్తున్నాయని చెప్పారు. ప్రజల జీవణ ప్రమాణాలు కూడా మెరుగయ్యాయన్నారు. ఇలాంటి అనేక అంశాలను ప్రజలకు వివరిస్తూ.. ప్రతి కార్యకర్త ఇంటింటికీ వెళ్తున్నారన్నారు. ఇంకా 43రోజుల పాటు ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలను కూడా పరిష్కరించే విధంగా ముందుకు సాగుతామని శ్రీరామ్ తెలిపారు.

## అంగన్ వాడీ ప్రీ స్కూల్ పిల్లలకు యూనిఫాం, స్కూల్ బ్యాగులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వేగుళ్ళ



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జులై 28:** మండపేట పట్టణంలో రావులపేట లో ఉన్న అంగన్వాడీ కేంద్రం (కోడ్ నెం.332) లో చదువుకుంటున్న ఫ్రీ స్కూల్ పిల్లలకు యూనిఫాం, స్కూల్ బ్యాగులు పంపిణీ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ముఖ్య అతిధిగా పాల్గొని దాతలు మోరం అఖిల్, చింతలపూడి తరుణ్ ఆర్ధిక సహకారంతో ఏర్పాటుచేసిన స్కూల్ బ్యాగులు, యూనిఫాం లను 12 మంది అంగన్ వాడీ చిన్నారుల తల్లులకు ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చింతలపూడి సత్తిబాబు, సిడిపిఓ యు.పూర్ణిమ, సూపర్ వైజర్ సి.హెచ్.నాగశ్రీదేవి, టీచర్ సి.హెచ్.శ్రీవరలక్ష్మి, హెల్పర్ కనకమహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గడగడపకు తెలుగుదేశం - ప్రతి గ్రామంలో... ప్రతి కుటుంబానికి భరోసా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ...



**అంకుశం న్యూస్, శింగనమల, జూలై : 28** శింగనమల మండలం, నిదనవాడ గ్రామంలో క్లస్టర్-3 పరిధిలోని 59వ బూత్‌లో పర్యటించిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ .ఇందులో భాగంగా ప్రజలతో కలిసి గ్రామంలో జరిగిన అభివృద్ధి గురించి వివరించారు. గ్రామంలో రూ. 5 లక్షలతో సీసీ రోడ్లను నిర్మించడం జరిగింది. 70 కొత్త వీధి దీపాలను ఏర్పాటు చేయడం జరిగింది. రూ. 1 లక్షలతో కల్వర్ట్ పనులు, 4 గోకులం షెడ్లు, 2 పశువుల నీటి తొట్లు నిర్మాణం చేపట్టడం జరిగింది అని వివరించగా,ఈ సందర్భంగా ప్రజలకు సంతోషం వ్యక్తం చేసారు. గ్రామ ప్రజలు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు , నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు అని ఎమ్మెల్యే శ్రావణి శ్రీ, తెలుసుకోవడం జరిగింది.

## ఘనంగా గ్రామ దేవత కట్లమ్మ తల్లికి కుంభాభిషేకం: అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు






**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జులై 28:** బిక్కవోలుమండలంలోని పందలపాక గ్రామంలో కొలువై ఉన్న శ్రీ కట్లమ్మ తల్లి అమ్మవారికి మహా కుంభాభిషేకం నిర్వహించారు. వేలంపేట శ్రీ సీతారామ భజన మండలి సభ్యుల ఆధ్వర్యంలో ఆషాడ మాసం మంగళవారం పురస్కరించుకొని ముందుగా మహిళలందరూ అమ్మవారి ఆలయం దగ్గర నుంచి తుల్య భాగంగా నది తీరానికి చేరుకుని అక్కడినుంచి గోదావరి జలాలను బిందెలతో తీసుకుని భాజా భజంతులతో గ్రామోత్సవం అనంతరం అమ్మవారికి మహిళలందరూ కుంభాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పందలపాక గ్రామానికి చెందిన కాకుండా కొమరిపాలెం, తోస్సిపూడి , కొంకుదురు, కొప్పవరం, రాయవరం, వివిధ సుదీర్ఘ గ్రామాల నుంచి కూడా భక్తులు వచ్చి అమ్మవారు అభిషేకంలో పాల్గొన్నారు.

## వికసించిన బ్రహ్మ కమలాలు

**అంకుశం న్యూస్ ఉరవకొండ జూలై 28 :** ఉరవకొండ మండల పరిధిలోని రాకెట్ల గ్రామానికి చెందిన మాజీ పెన్నహోబిలం దేవస్థానం చైర్మన్ ముత్తులూరు అశోక్ కుమార్,ముత్తులూరు అనిత దంపతుల నివాసంలో అరుదైన బ్రహ్మకమలం పుష్పాలు అందంగా విరబూశాయి. హిమాలయాల్లో అత్యంత పవిత్రమైన మరియు అరుదైన పుష్పంగా భావించే బ్రహ్మకమలం సాధారణంగా రాత్రి సమయంలో మాత్రమే వికసిస్తుంది. దాని మనోహరమైన సుగంధం, అపూర్వమైన అందం చూసిన వారిని విశేషంగా ఆకట్టుకుంటాయి. భారతీయ సంప్రదాయంలో ఈ పుష్పం వికసించడం శుభప్రదమైనదిగా, ఐశ్వర్యం, ఆనందం, దైవానుగ్రహానికి సంకేతంగా విశ్వసిస్తారు.



## కేతిరెడ్డి సోదరుడు కేతిరెడ్డి వెంకట కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు!



**అంకుశం న్యూస్ ధర్మవరం జూలై, 28** శ్రీ. సత్యసాయి జిల్లా, ధర్మవరం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే"శ్రీ.కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి గారి తమ్ముడు",వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీదియువనాయకులు"శ్రీ.కేతిరెడ్డి వెంకటక్రిష్ణారెడ్డి గారి పుట్టినరోజు" సందర్భంగా, ధర్మవరం పట్టణంలో,యల్ పి సర్కిల్ లొ "వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ-యస్సి-యస్టి-బిసి సెల్"నాయకుల ఆధ్వర్యంలో "కేక్ కట్ చేసి"ఒకరికొకరు తినిపించుకొని ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో-దేవరకొండ రమేష్,యం. చౌడప్ప,కునుతూరు గోపాల్, సాకే.శ్రీనివాసులు,సాకే. వెంకటేష్, కుళ్ళయప్ప, పెద్దన్న, గుజ్జల. చెన్నకేశవులు, లక్ష్మీనారాయణ,నామాల రామాంజనేయులు,సాకే.కిరణ్.సాకే.వీరనారప్ప,బత్తుల.నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## నూతన డి ఎస్ పి బివి జగన్నాధరాజును సత్కరిస్తున్న టీడీపి నేతలు



**అంకుశం న్యూస్ ధర్మవరం జూలై 28** ధర్మవరం నూతన డిఎస్పీగా విచ్చేసి, పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శ్రీ బీవీ జగన్నాథ రాజు గారిని మంగళవారం తెలుగుదేశం పార్టీ దళిత నాయకులు కిరోసిన్ పోతలయ్య గారు, సాకే కుళ్లయ్యప్ప గారు, గజ్జల సుబ్రమణ్యం గారు(ఫ్రీ షాప్ డీలర్ ), ధర్మవరం బేల్దారు సంఘం ప్రెసిడెంట్ కత్తే నాగరాజు గారు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా డీఎస్పీ గారిని కలిసి శాలువా పుష్పగుచ్చంతో సన్మానించడం జరిగినది..